ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఇండోనేషియా దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. ఉక్కు పరిశ్రమ రంగంలో వృద్ధిని పెంపొందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

3. దేశ రాజధాని ఢిల్లీలో పచ్చదనాన్ని పెంచడం కోసం ఏక్ పేడ్ మా కే నామ్ అభియాన్ కింద 70 లక్షల మొక్కలను నాటే మిషన్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు.

4. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్ లో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మూడో మ్యాచ్ జరుగుతుంది.

**REV PM MODI-INDONESIA PARLIAMENT**

భారత్, ఇండోనేషియా దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ఇది రెండు దేశాల సంక్షేమానికే కాకుండా ప్రాంతీయ, ప్రపంచ శాంతి, స్థిరత్వానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈరోజు జకార్తాలోని ఇండోనేషియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగి స్తూ మోదీ ... భారత్ , ఇండోనేషియా మధ్య

సంబంధాలు శతాబ్దాల నాటివని, ఇరు దేశాలు ఒకే రకమైన ప్రజాస్వామ్య విలువలు , పరస్పర నమ్మకం, భవిష్యత్తు పట్ల ఉమ్మడి దృక్పథాన్ని పంచుకుంటున్నాయని చెప్పారు.

**PM-MODI-ON-SAMMAN**

భారతదేశం అభివృద్ధి, శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును నమ్ముతుందని ప్రధానమంత్రి అన్నారు. ప్రాంతీయ భద్రతను దెబ్బతీసే ఏకపక్ష చర్యలు , అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పాటు గ్లోబల్ సౌత్ స్థిరత్వం గురించి కూడా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**PM-ON-GLOBAL-SOUTH**

రక్షణ, సముద్ర భద్రత, వాణిజ్యం, డిజిటల్ సాంకేతికత, విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కీలక ఖనిజాల రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారం ఉండాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

**PIYUSH - STEEL INDUSTRY**

ఉక్కు పరిశ్రమ రంగంలో వృద్ధిని పంపొందించడానికి పరిశ్రమతో కలిసి పని చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామితో కలిసి పరిశ్రమ భాగస్వాములతో అత్యంత ఫలప్రదమైన సంప్రదింపుల సమావేశాన్ని నిర్వహించినట్లు సామాజిక మాధ్యమ వేదికగా ఈరోజు పేర్కొన్నారు. ఉక్కు, స్టెయిన్‌లెస్ స్టీల్, మెట్‌కోక్ పరిశ్రమల ప్రముఖులతో ఈ రంగం పోటీతత్వాన్ని బలోపేతం చేయడం, కొత్త అవకాశాలను అందుకోవడంపై నిర్మాణాత్మక చర్చలు జరిగినట్లు చెప్పారు.

**NSD**

**VP-COTTON PRODUCTIVITY MISSION**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు ఈరోజు ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్‌ను కలిశారు. ఈ సందర్భంగా భారతదేశ పత్తి ఉత్పాదకత మిషన్ గురించి వారు ఉపరాష్ట్రపతికి వివరించారు. భారతదేశ పత్తి పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ మిషన్ అవలంబిస్తున్న

సమగ్ర విధానాన్ని ఉపరాష్ట్రపతి అభినందించారు. ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి నిర్ణీత కాలపరిమితితో కూడిన ఆమోద విధానాల అవసరం ఉందని సామాజిక మాధ్యమ పోస్ట్ లో రాధాకృష్ణన్ చెప్పారు. అలాగే, ఎకరాకు పత్తి దిగుబడిని పెంచడానికి స్పష్టమైన , కొలవగల లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**NSD**

**PRADHAN- IIM**

ఇండోనేషియాలో విదేశీ క్యాంపస్‌ను స్థాపించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగళూరుకు అనుమతి లభించడంతో , భారత విద్యా రంగానికి ఒక కొత్త అధ్యాయం జోడించబడిందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇండోనేషియా పర్యటన సందర్భంగా ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థ విదేశాల్లో క్యాంపస్‌ను ఏర్పాటు చేయడం అనేది, భారతదేశ జ్ఞాన సంప్రదాయాలను , విద్యావిధానాన్ని ప్రపంచీకరించే దిశగా పడిన ఒక కీలకమైన అడుగు అని మంత్రి జోడించారు.

**NSD**

**EVE SHAH - MISSION 70 LAKH SAPLING**

దేశ రాజధాని ఢిల్లీలో పచ్చదనాన్ని పెంచడం కోసం 'ఏక్ పేడ్ మా కే నామ్' అభియాన్ కింద 70 లక్షల మొక్కలను నాటే మిషన్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఢిల్లీలో పర్యావరణాన్ని మార్చడానికి ఈ ప్రచారం ఒక ముఖ్యమైన చొరవ అని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఆరు వేల 300 హెక్టార్ల గ్రీన్ రిడ్జ్ ప్రాంతాన్ని పూర్తిగా అటవీ భూమిగా అభివృద్ధి చేసి, దానికి రక్షణ కల్పించాలని కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించాయని తెలిపారు. ఈ రిడ్జ్ ప్రాంతంలో 70 కి పైగా చెరువులు, చిన్న రెస్టారెంట్లు ఉంటాయని, అక్కడి పురాతత్వ కట్టడాలను కూడా సంరక్షిస్తామని వివరించారు.

**AMIT-SHAH-65-HEC**

ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధూ, కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా, అధికారులు పాల్గొన్నారు.

**NSD**

**JAISHANKAR- DEPUTY PM MEET**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు బహ్రెయిన్ ఉప ప్రధానమంత్రి ఖలీద్ బిన్ అబ్దుల్లా అల్ ఖలీఫాతో సమావేశమయ్యారు. వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు సామాజిక మాధ్యమ పోస్ట్ లో డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. అలాగే ప్రాంతీయ పరిస్థితులపై కూడా పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నామన్నారు.

**NSD**

**NADDA-KERALAM MEETING**

కేరళం రాష్ట్రంలో కీలక ఆరోగ్య కార్యక్రమాలు , ప్రజారోగ్య చర్యల అమలు, వాటి పురోగతిపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఈరోజు కేరళం ఆరోగ్య శాఖ మంత్రి కె. మురళీధరన్‌తో వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయడంలో కేరళ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను జేపీ నడ్డా అభినందించారు. అలాగే కేరళ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

**NSD**

**VP- NASHA MUKT**

మత్తుపదార్థాల రహిత క్యాంపస్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన 2.3 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడాన్ని ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ అభినందించారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు కలిసి రావడం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంద ని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

**NSD**

**EVE T20 CRICKET**

5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఈరోజు నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్ లో భారత్, ఇంగ్లాండ్ ల మధ్య మూడో మ్యాచ్ జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్ రాత్రి 10 గంటలకు ప్రారంభమవుతుంది. భారత్ ఇప్పటి వరకు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయకపోవడంతో, ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని భావిస్తోంది. అంతకుముందు, శనివారం మాంచెస్టర్‌లో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఇరు జట్ల మధ్య జరిగిన మొదటి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా ఎలాంటి ఫలితం లేకుండా ముగిసింది.

**NSD**

**IMD**

రాబోయే మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఉత్తర అరేబియా సముద్రం, గుజరాత్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**SANJIO:MEENU EP-II 07-07-2026**

**REV PM MODI-INDONESIA PARLIAMENT**

Prime Minister Narendra Modi today called for a stronger India-Indonesia strategic partnership, saying it will contribute not only to the prosperity of the two nations but also to regional and global peace and stability. Addressing the Indonesian Parliament in Jakarta, Mr. Modi said the relationship between India and Indonesia is centuries-old and shares similar democratic values, mutual trust and a common vision for the future.

The Prime Minister said India believes in development, peace, stability and prosperity. Mr.Modi stressed the need for collective action against terrorism and unilateral actions that undermine regional security. He emphasised global south stability besides indo pacific

The Prime Minister called for deeper cooperation in defence, maritime security, trade, digital technology, education, artificial intelligence and critical minerals. He also stressed on expanding cooperation in digital public infrastructure, including UPI, artificial intelligence, education, startups and

innovation to benefit people in both countries. Highlighting the age old cultural bonds between the two countries, Prime Minister said the shared heritage stretches from the Ramayana to Borobudur, reflecting the strong civilisational connect between India and Indonesia.

Emphasising the importance of strategic trust, the Prime Minister advocated closer collaboration in cybersecurity, emergency preparedness and maritime cooperation, spanning from Great Nicobar to the Strait of Malacca. He also underlined the need to strengthen people-to-people ties and said initiatives such as the Ganga Mahakumbh embody India's cultural ethos and offer opportunities to further deepen bilateral engagement.

Describing the current phase of relations as the beginning of a new chapter in India-Indonesia ties, Mr. Modi expressed confidence that the expanding partnership will serve as a force for peace, progress and shared prosperity across the Indo-Pacific. **<><>Sandipon Dasgupta, Jakarta, Indonesia ,MAIL,1655**

**SANJIO EP-I 07.07.2026**

**EVE SHAH - MISSION 70 LAKH SAPLING**

Union Home Minister Amit Shah today launched the mission to plant 70 lakh saplings in Delhi under the Ek Ped Maa Ke Naam abhiyan to increase green cover in the national capital. Speaking on the occasion, Mr. Shah said that this campaign is a significant initiative aimed at transforming Delhi's environment. He said that Delhi government has taken a positive step in this direction and declared 5,000 hectares of this area as forest land. Mr Shah said that the Central government and the Delhi Government have resolved to fully develop six thousand 300 hectares of green Ridge area into forest land over the next four years and ensure its protection. He said that the Ridge will have more than 70 ponds and small restaurants, and its archaeological structures will also be preserved there.

**(BYTE - AMIT SHAH)**

The Home Minister highlighted that the government is continuously working to clean the Yamuna River. He added that in the past one year, 129 sewage treatment plants have become operational, which is ensuring the flow of treated water into the river. **Home Minister said cow dung from Delhi's dairies will no longer flow directly into the Yamuna river.**

**(BYTE - AMIT SHAH)**

Home Minister launched 300 electric buses, virtually inaugurated three

newly built bus depots and 40 vehicle testing centers and laid the foundation stone for a High Security Prison in Narela. On the occassion, Delhi Chief Minister Rekha Gupta stated that the Delhi government is working to make the capital greener, cleaner, and more sustainable. He mentioned that a target of planting 70 lakh saplings has been set for this year, and over 12 lakh saplings will also be distributed free of cost. She appealed citizens to actively participate in the campaign.

**BYTE- REKHA GUPTA**

During the event, Union Minister of Environment, Forest and Climate Change Bhupender Yadav, Delhi's Lieutenant Governor Taranjit Singh Sandhu, Union Minister Harsh Malhotra, and several other official were present.

**<><>AKSHIT/DIPENDRA/1759**

**SANJIO EP-I 07-07-2026**

**JAISHANKAR- DEPUTY PM MEET**

External Affairs Minister Dr. S. Jaishankar today met Deputy Prime Minister of Bahrain, Khalid bin Abdulla Al Khalifa. In a social media post, Dr. Jaishankar said that during the meeting they both discussed taking forward bilateral cooperation across various sectors. They also exchanged views on the regional situation.

**<><> AKSHIT/ISHANI/1528**

**SANJIO EP-I 07-07-2026**

**NADDA-KERALAM MEETING**

Union Health and Family Welfare Minister JP Nadda today chaired a virtual review meeting with Keralm Health Minister, K. Muraleedharan to review the implementation and progress of key health programmes and public health initiatives in the state. Mr Nadda appreciated the efforts made by the State in implementing various health initiatives and assured continued support from the centre for further strengthening Keralam's healthcare ecosystem. He emphasized the importance of sustained Centre-State collaboration to ensure effective implementation of national health programmes and improved health outcomes for the people. The meeting focused on the implementation and progress of major flagship health programmes and initiatives in Kerala, including the TB-Mukt Bharat Abhiyaan, Free Drugs Service Initiative, Free Diagnostic Service Initiative, Human Resources for Health under the National Health Mission (NHM), Medical Education, Drug Regulation, and Food Safety and Standards. Mr

Muraleedharan apprised the Health Minister of the progress made by Keralam under various flagship health programmes and highlighted the initiatives undertaken by the State Government to further strengthen healthcare delivery.
<><><>**AKSHIT/1543**

**SANJIO EP-I 07.07.2026**

**VP-COTTON PRODUCTIVITY MISSION**

Union Minister for Agriculture and Farmers' Welfare Shivraj Singh Chouhan along with senior officials of the Ministry today briefed Vice President C P Radhakrishnan on the Mission for Cotton Productivity at Uprashtrapati Bhavan. The Vice President appreciated the Mission's holistic approach towards strengthening India's cotton ecosystem. In a social media post, Mr. Radhakrishnan emphasized the need for time-bound approval mechanisms to accelerate innovation. He also called for clear and measurable targets to improve per-acre cotton yield. The Vice President also focused on the importance of greater public awareness about the Mission, and market-responsive strategies to enhance India's global competitiveness and meet the growing demand for quality cotton.
<><><>**SAUMYA/ANUPAM/1555 HRS**

**SANJIO EP-I 07-07-2026**

**VP- NASHA MUKT**

Vice President C. P. Radhakrishnan has praised the participation of over 2.3 lakh students of the University of Delhi in taking the pledge for a drug-free campus. In a social media post, Mr Radhakrishnan said that said it is encouraging to see such a large number of students coming together, reflecting their commitment to building a healthier, stronger and more prosperous India. The Vice President urged universities across the country to join the initiative and inspire students to stay away from drugs. He also called upon educational institutions to participate in the campaign for a Nasha Mukt Bharat.

**<<<>>> SHIVANG/ANUPAM/1624**

**SANJIO EP-I 07-07-2026**

**PRADHAN- IIM**

Union Education Minister Dharmendra Pradhan has said that a new chapter has been added to India's education sector with the approval for the Indian Institute of Management (IIM) Bangalore to establish an overseas campus in Indonesia. The proposal was approved by Prime Minister Narendra Modi during his visit to Indonesia. He added that the establishment of an overseas campus of such a prestigious institution marks a significant step towards globalising India's knowledge traditions and education system.

**BYTE- DHARMENDRA PRADHAN**

**<><>SHIVANG/ANUPAM/1654**

**SANJIO EP I 7.7.26**

**PIYUSH - STEEL INDUSTRY**

Commerce and Industry Minister Piyush Goyal today said the government remains committed to working closely with the steel industry to enhance its competitiveness and drive growth in the sector. In a social media post, Mr Goyal said he held a highly productive stakeholder consultation meeting along with Heavy Industries and Steel Minister H. D. Kumaraswamy. He said the meeting included constructive discussions with key leaders from the steel, stainless steel and metcoke industries on strengthening the sector's competitiveness and unlocking new growth opportunities. Mr. Goyal reiterated that the Government is fully committed to fostering close collaboration with industry, supporting its aspirations and driving robust growth across these critical sectors to build a stronger and more self-reliant India.

**<><>Ishani/Suparna/1809**

**SANJIO EP-II 07-07-2026**

**EVE T20 CRICKET**

In Men's Cricket, India will take on hosts England in the 3rd T20 International of the 5-match series at Trent Bridge in Nottingham tonight. The match is scheduled to begin at 10 PM, Indian Time. The Men-in-Blue will look to level the series as the new skipper Shreyas Iyer is yet to register first win under his captaincy. Earlier, England defeated India by 4

wickets in the second T20 match on Saturday in Manchester. The first T20 match between both the sides ended with no result due to rain. Bristol and Southampton will host the final two matches of the T20 series. Following this, India will take on England in a three-match ODI series.

**<><><> PARAS/NET/1754**

**GAURAV DP-I 07.07.2026**

**IMD**

India Meteorological Department (IMD) has said that conditions are favourable for Southwest Monsoon to further advance into some more parts of North Arabian, Sea, Gujarat, and remaining parts of Haryana and Punjab, and Rajasthan during next three days. The Weather Department forecast heavy rainfall over parts of Coastal Karnataka, Gujarat, Konkan, Goa and Madhya Maharashtra today. Parts of Arunachal Pradesh, Bihar, Chhattisgarh, East Rajasthan, Himachal Pradesh, Interior Karnataka, Madhya Pradesh, Sub Himalayan West Bengal and Sikkim are also expected to experience heavy rainfall during the day. Moderate to heavy rainfall is also likely in places over Delhi, Haryana, Chandigarh, parts of north-east India, Odisha, Punjab and Uttar Pradesh. According to the Met Department thunder squalls are likely today over Karnataka and Telangana. Thunderstorms and lightning are also expected today over Andaman and Nicobar Islands, Andhra Pradesh, Bihar, Gangetic West Bengal, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Rajasthan and Uttar Pradesh. Meanwhile, parts of the National Capital received light showers this afternoon which has brought much-needed relief from from the humid weather.

**<><>PRIYA/1336 HRS**